# చెలరేగిన మంటలు

గోపవరం. నవంబర్. 23. ప్రభాతవార్త.

గోపవరం మండలం మలకలవారిపల్లె సమీపంలోని సుదర్శన్ ఆశ్రమం దగ్గర టమోటా లోడుతో వెళ్తున్న ఆల్విన్ టైరు రాసుకొని చెలరేగిన మంటలు సకాలంలో స్పందించిన ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పినారు ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు ఈ ఆల్విన్ తల కడనుండి ఒరిస్సాకు వెళ్తున్నది డ్రైవర్ సుఖాంత్ నాయక్ సింగ్ క్షేమంగా బయటపడినారు సుమారుగా 3 లక్షల దాకా నష్టం జరిగినది.




ప్రభాత

# కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 24 నవంబర్ 2025


# సెమీఫైనల్‌కి చేరిన కడప జిల్లా జట్టు

పులివెందుల , నవంబర్ 23, ప్రభాత వార్త :



పోటాపోటీగా జరుగు తున్న సాఫ్ట్ బాల్ పోటీలు

పులివెందుల పట్టణంలోని స్థానిక వైయస్సార్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ స్టేడియం నందు జరు గుతున్న 69 వ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ అండర్ 14 పోటీలలో కడప బాలుర మరియు బాలికల జట్లు సెమీఫైనల్ నందు ప్రవేశించా యి. బాలుర జట్టు గోదావరి జిల్లాపై గెలుపొంది ప్రవేశించింది. అలాగే బాలికల జట్టు కృష్ణాజిల్లా పై గెలుపొంది సెమీ ఫైనల్ నందు ప్రవేశించి నది. అలాగే ప్రకాశం బాలికల జట్టు కర్నూలు పైన అనంతపురం బాలికల జట్టు విజయనగరం బాలికల బాలికల జట్టు పైన, ఈస్ట్ గోదావరి జట్టు గుంటూరు జట్టు పైన గెలుపొంది సెమీఫైనల్ చేరుకున్నాయి. అలాగే విశాఖపట్నం బాలల జట్టు గుంటూరు పైన, విజయనగరం బాలుర జట్టు శ్రీకాకుళం పైన ,ఈస్ట్ గోదావరి బాలుర జట్టు చిత్తూరు పైన గెలుపొంది సెమీఫైనల్ లో ప్రవేశించాయి. నేడు ఉదయ ము సెమీఫైనల్ ,ఫైనల్స్ పోటీలు జరగనున్నాయి.

# అందరిని ప్రేమించాలి.. అందరికీ సేవ చేయాలి..





కడప, నవంబర్ 23, ప్రభాతవార్త :

అందరిని ప్రేమించాలి అందరికీ సేవ చేయాలి అనే మార్గాన్ని అనుసరించేలా శ్రీ సత్యసాయి బాబా ప్రేరణ ఇచ్చారని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరితో పాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ మానవాళికి సేవ చేయడమే భగవంతుని సేవఖి అనే నమ్మకాన్ని సత్యసాయి బాబా ప్రచారం చేశారని అన్నారు. ఆయన ఆధ్యాత్మికతను నిస్వార్థ సేవను, వ్యక్తిగత పరివర్తనను అలవర్చుకోవాలని బోధించారన్నారు.సాయిబాబా లక్షలాది మంది సేవా మార్గాన్ని అనుసరించడానికి ప్రేరేపించారని అన్నారు. అనేక దేశాల్లోనూ ఆయన భక్తులు ప్రజలకు నిస్వార్థ సేవ అందిస్తున్నారన్నారు. ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా సత్య సాయి బాబా జయంతి ఉద్యమాలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. 1950 ఆశ్రమం స్థాపించినప్పుడు అనంతపురం జిల్లా వెనుకబడిన కరువు జిల్లాగా ఉండేదనీ ఆశ్రమం స్థాపించిన తర్వాత ఆ ప్రాంత ప్రజలకు వైద్యం విద్య త్రాగునీరును ఆశ్రమం ద్వారా అందించడం జరిగిందన్నారు. ప్రపంచ స్థాయి విద్యను ఒక రూపాయి ఖర్చు లేకుండా అందించడం జరుగుతుందన్నారు. ఉన్నత స్థాయి వైద్య పరికరాలతో ప్రజలకు వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. 2008-09 సంవత్సరంలో హైదరాబాద్ నుంచి స్నేహితులతో కలిసి ఆయన దర్శనానికి వెళ్ళామని కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. ఆయన సత్యసాయిబాబా సంస్థను ఏర్పాటుచేసి ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. సత్య సాయి బాబా సంస్థ ఎలాంటి లాభా పేక్ష లేకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా అందించే వ్యాలెంటరీ వ్యవస్థను అందించడం జరిగిందన్నారు. ఆయన అందించిన వాలెంటరీ వ్యవస్థ రాష్ట్రంలో జరిగే పుష్కరాలు వంటి కార్యక్రమాలలో ప్రజలకు అనేక రకాలుగా సేవలందించడం జరుగుతోందన్నారు. ఆయన అందించిన లవ్ ఆల్ సర్వ్ ఆల్ నినాదాన్ని ఆధ్యాత్మిక భావాలను అనుసరించాలనీ కోరారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయిబాబా దేవుడు బయటి లేదని మనలో నే ఉన్నారన్నారన్నారు. ఆయన అనుసరించిన సేవా గుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ఆయన స్థాపించిన ట్రస్టు ద్వారా అందించిన విద్య, త్రాగు నీటి, వైద్య సేవలు ఎనలేవని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన బోధించిన మార్గాలను అనుసరించి మానవత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్డిసి వెంకటపతి,డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి జిల్లా పర్యాటకశాఖ అధికారి సురేష్, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సేవా మార్గం ప్రపంచానికి ఆదర్శనీయం



రాయచోటి, నవంబర్ 23 ప్రభాతవార్త

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా చూపిన సేవా మార్గం ప్రపంచానికి ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.ఆదివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయిబాబా చూపిన సేవా మార్గం సమాజంలోని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పేర్కొన్నారు ఉమ్మడి అనంతపురం జిల్లాకు నీటి సౌకర్యం అందడంలో సాయిబాబా గారు చేసిన కృషి మరిచిపోలేనిదన్నారు. అందరినీ ప్రేమించాలి అందరికీ ఉదార భావంతో సేవాందించాలి అని ఆయన చెప్పిన నినాదాన్ని అందరూ పాటించాలని సూచించారు. పుట్టపర్తి లో జన్మించిన శ్రీ సత్యసాయి బాబా గారు ధర్మం అహింస ప్రేమ మార్గాలను ప్రపంచానికి అందించారని పేర్కొన్నారు. ఆయన పుట్టపర్తి లో ఏర్పాటు చేసిన విద్యాసంస్థలు మరియు ఆసుపత్రులు ప్రపంచానికి ఆదర్శమన్నారు. జాతి మతం దేశం అనే భేదాలు లేకుండా ప్రపంచాన్ని ఏకం చేసిన మహానుభావుడన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వివిధ ఎన్జీవోల ప్రతినిధులు శ్రీ సత్యసాయి బాబా గారి జీవితంలోనికి ముఖ్య విషయాలను తెలియజేశారు. అనంతరం సాయిబాబా భక్తులు ఆయన భజనలను చేసి ఆయనను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటకశాఖ అధికారి నాగభూషణం, ఎన్జీవోల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 25 నుంచి మూడు రోజులు పర్యటించనున్న మాజీ సీఎం

పులివెందుల నవంబర్ 23 ప్రభాత వార్త :

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 25 నుంచి 27 వరకు మూడు రోజుల పులివెందులలో పర్యటించనున్నారు. 25వ తేదీ మధ్యాహ్నం బెంగళూరు నుంచి పులివెందులకు బయలుదేరీరానున్నారు. 26,27 వ తేదీలలో వివాహ వేడుకలలో మరియు పలు కుటుంబాలను పరామర్శిం చడం తో పాటు స్థానిక నాయకులతో, కార్యకర్తలతో పలు కార్యక్రమాలలో పాల్గొనన్నారు.

# పోలీసుల సమక్షంలోనే టిడిపి, వైసిపి వర్గాల దాడులు







మదనపల్లెక్రైమ్, నవంబర్ 23 ప్రభాతవార్త.

మదనపల్లె మెడికల్ కళాశాల వద్ద ఆదివారం ఉద్రిక్తత నెలకొంది. రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి వర్గీయులు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. మదనపల్లె మెడికల్ కళాశాల నిర్మాణ విషయంలో రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు, పెద్దిరెడ్డి కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని అవాకులు, చవాకులు పేలుతున్నారని, ఇష్ట మొచ్చినట్లు మాట్లాడితే సహించమంటూ వైసీపీ నేతలు శ్రీరామ చినబాబు ను హెచ్చరించారు. ఆదివారం మెడికల్ కళాశాల ను సందర్శిస్తున్నామని, ఏవైనా ఆధారాలుంటే అక్కడికి నిరూపించాలని సవాల్ విసిరారు. దీంతో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి వర్గీయులు ఆదివారం మెడికల్ కళాశాల వద్దకు చేరుకున్నారు. సమాచారం తెలుసుకున్న శ్రీరామ్ చినబాబు వర్గీయులు అధిక సంఖ్యలో అక్కడ చేరుకొనడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసుల ఎదుటే ఇరువర్గాల వారు పరస్పరం దాడులకు దిగారు. అప్రమత్తమైన పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ విషయమై తాలూకా సీఐ కళా వెంకటరమణ ను వివరణ కోరగా ఇరువర్గాల వారు మెడికల్ కళాశాల కు వెళ్ళడంతో కొంతవాదోప వాదాలు జరిగి తోపులాటలు జరిగాయి. ముందస్తుగా మేము బందోబస్తు ఏర్పాటు చేయడంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చాము. మెడికల్ కళాశాల నుంచి ఇరువర్గాలను పంపివేయడంతో పరిస్థితి ని అదుపులోకి తెచ్చమన్నారు. ఎవరూ ఫిర్యాదు చేయకపోవడంతో ఎలాంటి కేసులు నమోదు చేయలేదన్నారు.

## నగరంలో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాలు సేవించే

# డ్రోన్ కెమెరాలతో నిఘా



కడప క్రైం, నవంబరు 23, ప్రభాతవార్త:

గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీసు అధికారులు స్పెషల్ పార్టీ సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మరియు డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో వన్‌టౌన్ సీఐ చిన్న పెద్దయ్య ఆధ్వర్యంలో కడప నగరం వన్‌టౌన్ పీఎస్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో కడప సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బంది దాడులు నిర్వహించారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాల సాయంతో జల్లెడ పడుతు దాడులు చేయిస్తూ నిందితులను గుర్తించి వారిని పట్టుకొని వారికి కౌన్సెలింగ్ మరియు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఆదివారం అనుమానాస్పదంగా సంచరించే వారిపై నిఘా ఉంచడంతో పాటు గంజాయిని సేవించే వారిని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని గుర్తించేందుకు విస్తృత చర్యలు చేపట్టారు. నగరంలోని బుగ్గవంక పరివాహక ప్రాంతం, గుర్రాలగడ్డ, పాత బస్టాండ్, నాగరాజుపేట, రాజా థియేటర్ పరిసరాల్లో పాత భవనాలు, ఇళ్లు ఉన్న ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో నిరంతరం కడప నగరంలోని అనుమానిత ప్రాంతాలను పోలీసు శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పట్టడం జరుగుతుందని కడప డీఎస్పీ తెలిపారు.

# జిల్లాలో ప్రజల భద్రతకు విజిబుల్ పోలీసింగ్

కడప క్రైం, నవంబరు 23, ప్రభాతవార్త:



జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కల్పించడమే కాకుండా మోటారు వాహనాల చట్టం ప్రకారం నిబంధనలు పాటించని వాహనదారులపై కేసులు నమోదు చేశారు. ప్రజలకు వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తూనే హెల్మెట్ ధరించాలని కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై ఎంవీ చట్టం ప్రకారం చర్యలు తీసుకున్నారు. పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా, పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా విజిబుల్ పోలీసింగ్ కొనసాగిస్తున్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘటనల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు గంజాయి మరియు ఇతర అనుమానిత వస్తువుల రవాణా జరగకుండా నిరంతర వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.

# మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలు

కడప క్రైం, నవంబరు 23, ప్రభాతవార్త:




జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పాఠశాలల్లో పోలీసు అధికారులు, సిబ్బంది గురువారం మహిళా భద్రత(ఉమెన్ సేఫ్టీ)పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో విద్యార్థినిలకు బాలికల రక్షణ, సమాజంలో మహిళల రక్షణకు బిఎన్ఎస్‌లో ఉన్న చట్టాలను, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. బాలికలు ఎదుర్కొంటున్న మానసిక శారీరక వేధింపుల పట్ల జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో వివరించారు. సైబర్ క్రైం, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ భద్రత తదితర వాటిపై అవగాహన కల్పించారు. చిన్న వయసులో జరిగే బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై వారికి ఉదాహరణలతో వివరించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. డయల్ 100/112(అత్యవసర సహాయం), చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ), గృహహింస 181, మహిళల వేధింపులు 1091, సైబర్ నేరాల టోల్‌ఫ్రీ 1930, సైబర్ మిత్ర నంబర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పైపులైన్ కాలువ తీశారు..కనెక్షన్ మరిచారు

## పట్టించుకోని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు

మదనపల్లె, నవంబర్ 23 ప్రభాతవార్త :



లింకు పైప్‌లైన్ వేయక గుంతలుగా ఉన్న రోడ్డు

పట్టణ సమీపంలోని అనపగుట్ట వద్ద ఉన్న శ్రీవారినగర్‌లో నూతన పైపులైన్ నిర్మాణం కోసం జేసిబితో పైపులైన్ కాలువలు తీశారు. అయితే లింకుపైపులను అమర్చడంలో నిర్లక్ష్యం చేయడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే పైపులైన్ కాలువలు యదేచ్ఛంగా ఉండడం వల్ల రాత్రి వేలల్లో ద్విచక్రవాహనదారులు, వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పైప్‌లైన్ కాలువల్లో పెద్ద పెద్ద గుంతలు ఉండడం వల్ల ప్రమాదాలకు సైతం గురివుతున్నారు. పైప్‌లైన్ కోసం కాలువలు తీసి 15రోజులు అవుతున్నా ఇంతవరకు లింకుపైపులను అమర్చకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. శ్రీక్రిష్ణ దేవాలయంకు వెల్లే మార్గం నుంచి శ్రీ అభయ లక్ష్మీ నరసింహాస్వామి ఆలయం వరకు పైపులైన్ కోసం కాలువ తీసి మెయిన్ పైపులైన్‌ను అమర్చారు తప్ప లింకుపైప్‌లైన్‌లను వదిలివేశారు. దీంతో ఆలయ వద్ద ఇతర ప్రాంతాల్లో పెద్దపెద్ద గుంతలుగా ఏర్పడింది. మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు ఇకనైనా స్పందించి లింకు పైపులైన్‌లను పనులు చేపట్టాలని కోరుతున్నారు.

# కురవంకకు సెక్రటరీ లేక ఇబ్బందుల్లో ప్రజలు

## సెక్రటరీని నియమించాలంటూ ప్రజలు విన్నపం

మదనపల్లె, నవంబర్ 23 ప్రభాతవార్త :

రూరల్ మండలంలోని కురవంక గ్రామ పంచాయితీకి సెక్రటరీ లేకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పంచాయితీ సెక్రటరీగా ఉన్న మంజుల పలు అవినీతి ఆరోపణలపై 12రోజుల క్రితం సస్పెండ్ గురికావడం జరిగింది. అప్పటి నుంచి ఆ గ్రామ పంచాయితీకి సెక్రటరీని నియామకం చేయకపోవడంతో ప్రజలు ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోనే కురవంక గ్రామ పంచాయితీ సర్పంచ్ పసుపులేటి చలపతి ఆద్వర్యంలో గ్రామం అన్ని విధాల అబివృద్ధి జరగడం జరుగుతోంది. కోళ్ళబైలు ఇన్‌చార్జ్‌గా ఉన్న కురవంక గ్రామ పంచాయితీ సెక్రటరీ ఉన్నఫలంగా సస్పెండ్ కావడంతో కురవంక గ్రామానికి సెక్రటరీ నియామకం కాలేదు. కురవంక గ్రామానికి ఇన్‌చార్జ్ సెక్రటరీని కూడా నియమించలేదు. ఇకనైనా అధికారుల స్పందించి కురవంకకు సెక్రటరీని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

# గుడి అభివృద్ధికి దాత ఐదు లక్షలు విరాళం

సంబేపల్లి నవంబర్ 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని దుద్యాల గ్రామం కొత్తపురమ్మ ఆలయ అభివృద్ధికి ఆదివారం గురిగింజ కుంట గ్రామానికి చెందిన అంకం జయచంద్ర రెడ్డి, నాగరత్నమ్మ వారి కుటుంబ సభ్యులుఆలయ అభివృద్ధికి ఐదు లక్షల రూపాయల చెక్కును ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా సన్మానించారు.

# ఈ నెల 24 నుంచి రైతన్నా...మీకోసం

## వ్యవసాయంలో పంచ సూత్రాలపై ఏడు రోజులపాటు కార్యక్రమాలు

కడప,నవంబర్ 23, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా ఈ నెల 24 నుంచి రైతన్నా... మీకోసం కార్యక్రమంను అమలు చేస్తోందని జిల్లాలో ఈ కార్యక్రమాన్ని సమర్థ వంతంగా నిర్వహించేందుకు తగు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖ అధికారులనుటెలికాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... వ్యవసాయ రంగంలో పెను మార్పుల ద్వారా సాగును లాభసాటి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలుకార్యక్రమాలను చేపడుతోందని,ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై ఈ నెల 24 నుంచి 29వ తేదీ వరకు ప్రతీ రైతుఇంటికి ప్రజా ప్రతి నిధులు,అధికారులు వెళ్లనున్నారనితెలిపారు . డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్ షాపులు చేపట్ట నున్నారని, ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు,మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొనాలన్నారు.. అన్నదాతల సంక్షేమం కోసం, సాగు విధానంలో తీసుకు రావాల్సిన మార్పులపై ముఖ్యమంత్రి ప్రకటించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించనుంది. అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను,నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు,అగ్రిటెక్,ఫుడ్ ప్రాసెసింగ్,ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టారని,ఈ పంచ సూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలని, రైతులతో పాటు పాడి రైతులు,పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతులకు అవగాహన కల్పించాలనన్నారు.ఈ కార్య క్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలని, దీంతో పాటు వర్క్‌షాప్‌లు కూడానిర్వహించాలనన్నారు.ప్రతి రైతు సేవా కేంద్రాల్లో కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసు కుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని, శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు అవుతుందని, ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహించాలనన్నారు. దీని వల్ల భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని, రైతు బజార్లలోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రమోట్ చేయాలన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు వ్యవసాయ అనుబంధ శాఖల అధి కారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఆహ్వానం



బద్వేలు అర్బన్, నవంబర్ 23, ప్రభాతవార్త

బద్వేల్ మున్సిపాలిటీ తెలుగు గంగ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో శ్రీ సీతా,లక్ష్మణ, హనుమత్సమేత శ్రీరామ చంద్రస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవానికి బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ రితీష్ కుమార్ రెడ్డిని ఆదివారం ఆహ్వానించారు.

## అవినాష్ రెడ్డిని ఆహ్వానించిన తెలుగు గంగ కాలనీ వాసులు

బద్వేల్ అర్బన్, నవంబర్ 23, ప్రభాతవార్త

బద్వేల్ మున్సిపాలిటీ తెలుగు గంగకాలనీలో నూతనంగా నిర్మించిన రామాలయం ప్రతిష్ట కార్యక్రమానికి కడప ఎంపీ అవినాష్ రెడ్డి ని, కడప జిల్లా వైసిపి అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, మరియు జిల్లా పరిషత్ చైర్మన్ రామగోవిందరెడ్డి ని రమ్మని కోరుచు ప్రత్యేక ఆహ్వాన పత్రిక రామాలయ కమిటీ సభ్యులు అందజేశారు.

## అయ్యప్పస్వామి ఆలయ చైర్మెన్‌గా సుధాకర్‌నాయుడు

మదనపల్లె, నవంబర్ 23 ప్రభాతవార్త :



పట్టణంలోని అయ్యప్పనగర్‌లో వెలసియున్న శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానం కమిటీ చైర్మెన్‌గా మార్వ్పారి సుధాకర్‌నాయుడును నియామకం చేస్తూ రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయఖాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అదే విధంగా ఆలయ కమిటి వైస్ చైర్మెన్ ఆర్.రాజశేఖర్‌రెడ్డిని నియమించింది. అయ్యప్పస్వామి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే విషయమై స్థానిక విన్నపం మేరకు చైర్మెన్‌గా సుధాకర్‌నాయుడును నియమిస్తే బాగుంటుందన్న సూచనలతో నియమించారు. కమిటీసభ్యులుగా ఎం.రమణరావు, కోసూరి భవాని, బండి అమరనాథ్, కె.శివమూర్తి, దంకనాచారి, జిఆనందనాయుడు, జి.మహేష్, ఏవి.రమణలను నియమించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు.

## ఘనంగా శ్రీసత్యసాయి బాబా శతజయంతి వేడుకలు



రామసముద్రం, నవంబర్ 23 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని సత్యసాయిబాబ ఆశ్రమంలో పుట్టపర్తి సాయిబాబా శత జయంతి వేడుకలు ఆదివారం ట్రస్టు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆల్ ఇండియా ట్రస్ట్‌బోర్డు సభ్యురాలు సావిత్రిదేవి, శ్రీహరన్‌లు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాటాలడూ బాబా శతజయంతిని పురష్కరించుకొని ముందుగా బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సాయిబాబా ట్రస్ట్‌చే పేద విద్యార్థులు విద్యాబోదనతో పాటు వసతులు కల్పిస్తున్నామన్నారు. వృద్దులకు రెండునెలలకొకసారి నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామన్నారు. సాయిబాబా పేరుతో అనేక రాష్ట్రాల్లో ఆశ్రమాలు, సేవా సంస్తలు స్థాపించి ప్రేమ, శాంతి, సత్యం, ధర్మం అహింస మర్గాలను ప్రబోదించారు. అనేక ప్రాంతాల్లో శుద్దిచేసిన తాగునీటి ప్రాజెక్టులను నిర్మించి ప్రజల దాహర్తిని తీర్చడం జరిగిందన్నారు. అనంతరం బాబా చిత్రపటాన్ని పురవీదుల గుండా తిప్పి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సావిత్రిదేవి, మదనపల్లెకు చెందిన భక్తులు రవి, తిలక్, స్వామి పాల్గొన్నారు.

## సత్యసాయి బాబా సేవలు వెలకట్టలేనివి

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 23, ప్రభాతవార్త



శ్రీ సత్యసాయి బాబా ప్రజలకు చేసిన సేవలు వెలకట్టలేనివని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. స్థానిక శ్రీరాములుపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఆదివారం శ్రీ సత్యసాయి బాబా శతజయంతి సందర్భంగా ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, శ్రీ సత్యసాయి యోగా కేంద్ర వ్యవస్థాపకుడు వెంకటరమణ, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ సత్య సాయి బాబా తన సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల కష్టాలు తీర్చిన మహానుభావుడని కొనియాడారు. దాహంతో గొంతెండుతోన్న ఎన్నో గ్రామాలకు ఆయన తాగునీరు అందించడంతోపాటు విద్యార్థుల కోసం ఎన్నో విద్యాలయాలను కూడా స్థాపించారని చెప్పారు. ఆయన ఆధ్యాత్మిక బోధనలు ఎందరికో మార్గ నిర్దేశం చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో కోటా ఓబులరెడ్డి, ఉపాధ్యాయులు రిజ్వాన్, కేరోజీ రావు, ఆర్ బాబు, కిరణ్, బాలమునిరెడ్డి, పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయిబాబా శత జయంతోత్సవాలు

పీలేరు ,నవంబర్ 23 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సాయిబాబా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రత్యేకాధికారి, హౌసింగ్ పీడీ కె. రమేష్ రెడ్డి మాట్లాడుతూ సత్య సాయిబాబా 1926 నవంబర్ 23న జన్మించారన్నారు. ప్రజల హృదయాల్లో సత్యం, ప్రేమ, శాంతి, అహింసావంటి సిద్ధాంతాలను ప్రజల్లో నింపాలన్నదే ఆయన లక్ష్యమన్నారు. ఎన్నో సంస్థలు ఏర్పాటు చేసి కరువు ప్రాంతమైన పుట్టపర్తిని నశ్యామలం చేశారని తెలిపారు. భగవంతునికి ప్రతిరూపం సత్యసాయి బాబా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కృష్ణకిషోర్, ఎంపీడీవో జి. శివశంకర్, హౌసింగ్ డీఈ రమణయ్య పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తకు రూ.5 లక్షలు చెక్కు పంపిణీ

నిమ్మనపల్లి నవంబర్ 23 ప్రభాతవార్త



మండలంలోని చౌకిల్లవారిపల్లెకు చెందిన జనసేన కార్యకర్తకు జనసేన పార్టీ తోట కళ్యాణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నాగబాబు చే ఆదివారం చెక్కును పంపిణీ చేశారు. మండలంలోని చౌకెళ్ళవారిపల్లెకు చెందిన జనసేన కార్యకర్త గుమ్మడి శివప్రసాద్ ప్రమాదవశాత్తు ఏడాది క్రితం మృతి చెందాడు. ఈ సందర్భంగా జనసేన పార్టీ వారి కుటుంబాన్ని ఆదుకోవాలని లక్ష్యంతో ఐదు లక్షల రూపాయల చెక్కును మంగళగిరి టిడిపి కార్యాలయంలో మృతుని భార్య జ్యోతి కి ఎమ్మెల్సీ నాగబాబు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు ప్రదీప్, గుమ్మడి శివ కుటుంబ సభ్యులు రాష్ట్ర జనసేన పార్టీ చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## దమ్ముంటే శశిభూషణ్ రెడ్డి నీ టచ్ చేయండి

పులివెందుల నవంబర్ 23 ప్రభాత వార్త :



గత దశాబ్దాలుగా మా నాయకుడు శశి భూషణ్ రెడ్డి జాతీయ భావనతో పార్టీకి విధేయుడుగా ఉంటూ కార్యకర్తల వెన్నంటి ఉంటూ నేటికీ ఒక రైతు బిడ్డగా సాధారణ జీవితం గడుపుతూ పార్టీ కోసం నిస్వార్థ సేవ చేస్తున్నారనీ దమ్ముంటే మీలో ఎవరైనా మా నాయకుడిని ఇంటిని ముట్టడించే ప్రయత్నం చేసి చూడండని పులివెందుల భారతీయ జనతా పార్టీ మండలాధ్యక్షుడు నవీన్ వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు. శశి భూషణ్ రెడ్డి పై విమర్శలు చేస్తూ బీసీలకు క్షమాపణ చెప్పకుంటే మీ ఇంటి మీదికి వచ్చి ధర్నా చేస్తామని వైసిపి బీసీ నాయకులు చేసిన విమర్శలను ఖండిస్తూ ఆదివారం పట్టణంలోని స్థానిక బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేవలం ఒక బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న మీరు అవినీతి ఊబిలో కూరుకుపోయారు అనేది జిల్లా ప్రజలందరికీ విధితమేనన్నారు. అరటి రైతుల నుంచి మీరు దౌర్జన్యంగా కమిషన్లు తీసుకుంది నిజం కాదా? చీని రైతులను మోసం చేసింది నిజం కాదా ఆఖరికి చికెన్, కోడిగుడ్ల వ్యాపారంలో కమిషన్లకు కక్కుర్తి పడినారనేటటువంటిది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కేంద్రం అందించిన సహకారం తోనే నేడు పులివెందులలో లెక్కలేనన్నీ అభివృద్ధి పనులు జరిగాయ అనేటటువంటిది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బిజెపి యువమోర్చా జిల్లా కార్యదర్శి వాజ్పాయ్ నాయుడు మాట్లాడుతూ బీసీలను గౌరవించే సంస్కృతి కేవలం భారతీయ జనతా పార్టీలో మాత్రమే ఉందన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమంతో రైతులకు లాభం

రాజుపాళెం, నవంబర్ 23, ప్రభాతవార్త:



రైతన్న మీకోసం కార్యక్రమంతో వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుట కోసం రైతన్న ఇంటికి వెళ్లి ప్రభుత్వ అధికారులు సర్వే నిర్వహించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని అధిగమించుటకు మంచి అవకాశం అని ప్రత్యేక అధికారి డివి రంగరాజు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం వ్యవసాయ శాఖ అధికారి శివరామకృష్ణారెడ్డి అధ్యక్షతన రైతన్న మీకోసం కార్యక్రమం వ్యవసాయ దాని అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ 24 నుండి 29 వరకు గ్రామ గ్రామాన రైతు ఇంటికి వెళ్లి వ్యవసాయంలో సమస్యలు సాగుచేసిన పంటలు అనుబంధ రంగాల్లో వారికి కావలసిన సహాయ సహకారాలను గురించి తెలుసుకొని ప్రభుత్వ యాప్‌లో పొందుపరిచి వ్యవసాయ రంగంలో అభివృద్ధి పరిచేందుకు ఈ కార్యక్రమం ఎంతో రైతుకు మేలు చేస్తుందని తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ రైతులను టీములుగా ఏర్పాటు చేసి వారిని అధికారులు కలిసి ప్రభుత్వ పథకాలు రైతులకు ఏ విధంగా దోహదపడుతున్నాయో తెలుసుకోవటం, వారికి వ్యవసాయ అనుబంధ రంగాల సమస్యలను తెలుసుకొని యాప్ నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి షాకీర్ అలీ ఖాన్, విద్యుత్ ఏఈ వేణుగోపాల్, వైద్యాధికారి శివ జ్యోతి, గ్రామ సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్ లో ఆఫీస్ సబార్డినేట్ల మహాధర్నా

రాజుపా ళెం, నవంబర్ 23, ప్రభాతవార్త:

నేడు జిల్లా కలెక్టరేట్ వద్ద మండల విద్యాశాఖ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఆఫీస్ సబార్డినేట్ల మహాధర్నాను విజయవంతం చేయాలని రాష్ట్ర ఆఫీస్ సభార్డినేట్ల ఉపాధ్యక్షులు నంద్యాల నాగభూషణం తెలిపారు. ఎన్నో ఏళ్ల నుండి మండల విద్యాశాఖ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఆఫీస్ సబార్డినేట్ల సమస్యలను పరిష్కరించుకొనుటకు ఈ ధర్నాలో పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

## సత్య సాయిబాబా సేవలు మరువలేనివి



దువ్వూరు, నవంబర్ 23, ప్రభాతవార్త:

పుట్టపర్తి సత్య సాయిబాబా చేసిన సేవలు మరువలేనివని ఎంపీడీవో సుబ్బారెడ్డి, తహసిల్దార్ సంజీవరెడ్డిలు అన్నారు. ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శ్రీ సత్య సాయి బాబా చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనిఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లాలో ప్రతి గ్రామానికి నీటి సౌకర్యం కల్పించిన ఘనత శ్రీ సత్య సాయి బాబాదే అని అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న ఆయన శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సిబ్బంది సాయిబాబా భక్తులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తకు ఆర్థిక సహాయం

దువ్వూరు, నవంబర్ 23, ప్రభాతవార్త:



మండలంలోని జిల్లెళ్ళ గ్రామానికి చెందిన దూదేకుల హుస్సేన్ బాషా కుటుంబానికి జనసేన పార్టీ తరపున రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందించినట్లు మైదుకూరు నియోజకవర్గం జనసేన నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం తాడేపల్లి అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్ నందు జనసేన ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబు చేతులమీదుగా ప్రమాదవశాత్తు చనిపోయిన హుస్సేన్ బాషా కుటుంబానికి చెక్కును అందజేసినట్లు తెలిపారు. దూదేకుల హుస్సేన్ బాషా జనసేన కార్యకర్తగా పార్టీ సభ్యత్వం తీసుకుని ఉన్నందున ఆయన ఆకస్మిక మరణం వల్ల జనసేన పార్టీ తరపున ఆర్థిక సాయం గా 5లక్షలు రూపాయలు వారి కుటుంబానికి మంజూరు చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాతం శెట్టి నాగేంద్ర, దీటి హరిక్రిష్ణ పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి సాయిబాబా శత జయంతి వేడుకలు

పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 23 ప్రభాతవార్త:

పోరుమామిళ్ల టౌన్ నందు ఏర్పాటు చేసిన పుట్టపర్తి సాయిబాబా శత జయంతి వేడుకలను పురస్కరించుకొని మహాసభలో బద్వేల్ నియోజకవర్గ ఇన్ చార్జ్ కె. రితీష్ కుమార్ రెడ్డి పాల్గొని ఆయన యొక్క గొప్పతనం, ఆయన చేసిన సేవలు,స్థాపించిన సంస్థల గురించి అందరికీ తెలియజేశారు.



## ఏపీయుఎస్ పీలేరు మండల కొత్త కమిటీ ఎన్నిక



ఏపీయుఎస్ కొత్త కమిటీతో పాల్గొన్న నాయకులు

పీలేరు నవంబర్ 23 ప్రభాతవార్త:

ఏపీయుఎస్ పీలేరు మండల కొత్త కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం పీలేరు పట్టణంలో జరిగిన ఏపీయుఎస్ సమావేశంలో జిల్లా అధ్యక్షులు నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి శివశంకర్, జిల్లా సహాధ్యక్షులు సుధాకర్ రాష్ట్ర కార్యదర్శి దివాకర్ పాల్గొని ఆపస్ ఉద్దేశాలు, అవసరం గురించి ఉపాధ్యాయులకు వివరించారు. అలాగే ముఖ్యంగా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తుందని వివరించారు. అనంతరం పీలేరు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఓబుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జైపాల్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా నాగరాజ, పీలేరు డివిజన్ అధ్యక్షులుగా దండు అమరనాథ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకుని వారిని శాలువాలతో సత్కరించారు. అనంతరం 2025 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఎస్ ఆర పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## షేక్ వెల్ఫేర్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్‌కు సన్మానం



కడప కార్పొరేషన్, నవంబర్ 23 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ కొరకు కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తిస్తున్నారని 28 వ డివిజన్ టిడిపి యువ నాయకుడు అబ్దుల్లా అన్నారు. ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ షేక్ వెల్ఫేర్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ ముక్తియార అహ్మద్ ను టిడిపి యువనేత అబ్దుల్లా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్లా మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీలో ఇచ్చిన పదవిని సద్వినియోగం చేసుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ, అటు పార్టీకి ఇటు ప్రజలకు మేలు చేసే విధంగా ముక్తియార్ పనిచేస్తారని అబిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లిం మైనారిటీలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఈ చైర్మన్ పదవిలో మైనారిటీలకు ఎంతో అభివృద్ధి చెందేలా మైనార్టీల సంక్షేమానికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లా బకాష్, కమల్, మాలిక్, పాల్గొన్నారు.

## గోమాతను పూజించి భక్తిశ్రద్ధలతో దాన సంస్కారాలు



పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 23 ప్రభాతవార్త:

పట్టణంలో గోమాతను పిచ్చి కరవడంతో ఆవు కనిపించిన వ్యక్తులపై దాడి చేయడం మొదలుపెట్టింది. చాలా మందికి గాయాలు కూడా అయ్యాయి. గోమాత తన అంతటి తానే మరణించడంతో, పోరుమామిళ్ల సర్పంచ్ స్పందించి చనిపోయిన గోమాతను పూజించి భక్తిశ్రద్ధలతో దాన సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, గద్దం వెంకటేశ్వర్లు, షరీఫ్, ప్రజలు పాల్గొన్నారు.

## రైతన్నా మీకోసం కార్యక్రమం కరపత్రం విడుదల



పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 23 ప్రభాతవార్త:

రైతన్న మీకోసం సోమవారం నుండి ఈ నెల 29 వరకు పోరుమామిళ్ళ మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతన్నా మీకోసం అనే కార్యక్రమం ద్వారా రైతు సేవా కేంద్రం సిబ్బంది, సచివాలయ సిబ్బంది రైతులను ప్రత్యక్షంగా కలిసి వారితో ముఖ్యమంత్రి సందేశం ,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని తెలుపుతూ ఆదివారం కరపత్రం ,ముఖాముఖి చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమమును చక్కని అవకాశం గా తీసుకుని రైతు సేవా కేంద్రం సిబ్బంది మన డిపార్ట్మెంట్ వాట్సాప్ ఛానెల్‌పై ఆసక్తి ఉన్న, ఔత్సాహిక రైతులను ,వ్యవసాయ ,అనుబంధ రంగాల సిబ్బందిని, రైతు గ్రూప్ లలోని రైతులను ఈ ఛానెల్ లో మరింత మందిని చేర్పించాలని తెలిపారు.

## కమిటీల నిర్మాణం, మార్పులపై హర్షం

వేంపల్లి నవంబర్ 23 (ప్రభాత వార్త):

జనసేనపార్టీ నిర్మాణం కోసం కమిటీల నియామకం, మార్పుల పై ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పీఠాపురం సమన్వయ కర్త డా దాసరి రవిశంకర్ హర్షం వ్యక్తం చేశారు.పార్టీ రాష్ట్ర,



కమిటీ నుంచి జిల్లా, నియోజకవర్గ,మండల, గ్రామ స్థాయి కమిటీల నియామక ప్రక్రియను వేగవంతం చేసిన తమ పార్టీ అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అభినందనలు తెలిపారు.ఇందులో బాగంగా ముఖ్య నేతలకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశాడ న్నా రు.కార్యకర్తల మనోభావాలను దృ ష్టిలో పెట్టుకొని అందుకు అనుగు ణంగా నడుచుకోవాలని సూచించా రన్నారు.జిల్లాల్లో పార్టీ బలోపేతంపై నా పలు సూచనలు చేశాడన్నా రు. రాయలసీమ,మరీ ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి జిల్లా అయిన కడప జిల్లాలో కూడా పార్టీ బలోపేతానికి జనసేనపార్టీ కేంద్ర కార్యాలయం బృందం అన్ని నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణులు, వీర మహిళలతో చర్చించి వారి ద్వారా క్షేత్ర స్థాయిలో అభిప్రాయాలు, సూచనలు స్వీకరించి కమిటీలు వేయడం ద్వారా పార్టీ చాలా బలోపేతమై పటిష్టంగా ఉంటుందని దాసరి రవిశంకర్ ఆశా భావం వ్యక్తం చేశారు.

## మద్దిమాను గురప్ప స్వామిని దర్శించుకున్న విశ్వనాథరెడ్డి



పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 23 ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ మండలం లోని మద్దిమాను గుర్రప్ప స్వామి ని ఆదివారం బద్వేల్ నియోజకవర్గం వైసీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ్ రెడ్డి సందర్శించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువతో పులమలాలతో సత్కరించారు. అనంతరం కాశి నాయన మండలం వద్దమాను గ్రామానికి చెందిన గురు మోహన్ రెడ్డి కుమారుని పుట్టు వెంట్రుకల కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కులామతాలకు అతీతంగా ఊరుసు ఉత్సవాలు



వేంపల్లి:నవంబర్ 23(ప్రభాత వార్త)

కులామతాలకు అంతేతంగా వేంపల్లి ఊరుసు ఉత్సవాలు జరుగుతుందని వేంపల్లి పంచాయతీ అభిరుద్ధి అధికారి నాగభూషణ రెడ్డి తెలిపారు.. శనివారం బీదలామిట్ట లో వెలసిన జిందే షా మాదార్షవల్లి ఊరుసు ఉత్సవాలు భాగంగా ఆయన జెండా ను మోసారు. జిందేశ మదార్షావల్లి ఉరుసే షరీఫ్ సందర్భంగా వేంపల్లి లో కులమతాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ ఉర్సు ఉత్సవంలో సర్వమంతా సౌభ్రుతత్వం నిమిత్తం వేంపల్లి గ్రామపంచాయతీ ఈవో నాగభూషణ్ రెడ్డి గారు వారి ఇంటి వద్ద నుండి జెండాను జిందేశా మదర్ షా వల్లి దర్గా వరకు మోయటం జరిగింది గ్రామాన్ని ఈ సందర్భంగా ఈవో నాగభూషణ్ రెడ్డి గారు మాట్లాడుతూ నేటికీ ఎన్నో గ్రామాల్లో మత కలహాలతో కొట్లాడుకుంటున్నారని అలాంటివారు మా గ్రామాన్ని స్ఫూర్తిదాయకం కావాలని వేంపల్లిలో ముస్లింల పండుగలకు ఉత్సవాలకు హిందువులు సహకరించటం అలాగే హిందువుల పండుగలకు ముస్లింలు సహకరించడం ఎంత పెద్ద సమస్యను అయినా సున్నితంగా పరిష్కరించుకోవడం ఒక వేంపల్లి వాసులకే చెల్లిందన్నారు జిల్లాలో రాష్ట్రంలో మత ప్రతాపదికన పోట్లాడేవారు వేంపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని జీవించాలని అయన కోరారు వేంపల్లి గ్రామపంచాయతీ మొత్తం సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్రంలో ఐ.ఎమ్.ఎ ద్వారా సేవలు విస్తృతం చేస్తాం



రాజంపేట, నవంబర్ 23 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ద్వారా సేవలను విస్తృతం చేస్తామని నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ఐఎంఎ శాఖ అధ్యక్షుడు డాక్టర్ సంగ రాజు బాలరాజు అన్నారు.ఆదివారం ఉదయం ఐఎంఏ రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహించిన నూతన అధ్యక్షులు డాక్టర్ బాలరాజు ఐఎంఏ ప్రధాన ఉద్దేశాలైన నిరంతర వైద్య విద్యా కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో విస్తృతంగా నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఐఎంఏ శాఖల ద్వారా వైద్య శిబిరాల నిర్వహణకు రాష్ట్ర ఐఎంఏ సహకరిస్తుందని అన్నారు. రెండు రోజులపాటు నిర్వహించిన వైద్య వైజ్ఞానిక సదస్సులో 33 మంది వివిధ వైద్య విభాగాలకు చెందిన నిష్ణాతులైన వైద్యులు వివిధ వైద్య ఆరోగ్య అంశాలపై మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా ప్రసంగించారు. ఈ వైద్య వైజ్ఞానిక సదస్సును ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ వైద్య వైజ్ఞానిక సదస్సుకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులుగా ఐఎంఏ పూర్వ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ వ్యవహరించారు. సదస్సులో పాల్గొన్న ప్రతినిధులకు ఆంధ్రప్ర దేశ్ మెడికల్ కౌన్సిల్ నాలుగు నిరంతర వైద్య విద్య పాయింట్లు కేటాయించా మని,ప్రతి వైద్యుడు ఐదు సంవత్సరాలకు ఒకసారి తమ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసుకునే సమయంలో సంవత్సరానికి 6 పాయింట్ల చొప్పున మొత్తం 30 పాయింట్లు తప్పనిసరిగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ మెడ ికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు ప్రతినిధులకు వివరించారు. రాజంపేటలో మొట్టమొదటిసారిగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ 67వ రాష్ట్రస్థాయి సదస్సు విజయవంతం కావడానికి నిర్వాహక కమిటీ చైర్మ న్ డాక్టర్ సుధాకర్,నిర్వాహక కార్యదర్శి డాక్టర్ శ్రీహరి,సైంటిఫిక్ కమిటీ చైర్మన్ డాక్టర్ విజయకుమార్, కార్యదర్శి డాక్టర్ సునీల్,రాజంపేట ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ చలమయ్య , కోశాధికారి డాక్టర్ ధనశ్రీ ,ఐఎంఏ రాజంపేట శాఖ సభ్యులు విశేషంగా కృషి చేశారు.ఈ రెండు రోజుల సదస్సులో ఎమ్మె ల్సీ, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం,ఐఎంఏ జాతీయ సిజిపి డీన్ డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, ఐఎంఏ తక్షణ మాజీ అధ్యక్షులు డాక్టర్ నందకిషోర్, ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ పి.ఎస్.శర్మ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుభాష్ చంద్రబోస్,ఆర్థిక కార్యదర్శి డాక్టర్ తుమ్మల కార్తీక్, ఉపాధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ ప్రసాద్, డాక్టర్ మధుసూదన శర్మ, డాక్టర్ ఏ వి సుబ్బారెడ్డి, సంయుక్త కార్యకర్తలు డాక్టర్ జంధ్యాల శివకుమార్, డాక్టర్ మణిబా బు, డాక్టర్ అనిల్ కుమార్, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జయ చంద్ర నా యుడు, డాక్టర్ త్యాగరాజ రెడ్డి, డాక్టర్ సు బ్రమణ్యం, డాక్టర్ ప్రసాదరెడ్డి,డాక్టర్ బాల మద్దయ్య, డాక్టర్ కిషోర్,డాక్టర్ జి ఎస్ మూర్తి, డాక్టర్ శ్రీనివాసరాజు, డాక్టర్ హరి కుమార్ రెడ్డి, డాక్టర్ నల్లూరి రాఘవ రావు, డాక్టర్ జయ శేఖర్, డాక్టర్ అశోక్, తదితర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

★ I, KORATHALA SREEKANTH REDDY S/O KORATHALA NAGI REDDY previously called KOTTHALA SREEKANTH REDDY, R/O D.NO.8/18, KOTHAPETA, PEDDASETTI PALLE, PRODDATUR, YSR DISTRICT, now changed my name from KOTTHALA SREEKANTH REDDY to KORATHALA SREEKANTH REDDY Henceforth I will be called as KORATHALA SREEKANTH REDDY for all purposes.

**పొరుగు సేవల ఉద్యోగ ప్రకటన**

కడప జిల్లా నందు పొరుగు సేవల పద్ధతిలో పనిచేయుటకు ఈ కింద తెలిపిన సిబ్బంది కావలెను.

1) 132 KVSS Lingala
High skilled : Diploma in Electrical Engineering, Roster: OC.
2) 132 KVSS Balapanur
High Skilled : Diploma in Electrical Engineering Roster: OC (PH(W)(VH)
3) 132 KVSS BCL
SKILLED : ITI Electrical Roster: Bc-E (W)

నిబంధనలు: 1 వయస్సు 18 నుండి 35 సంవత్సరములు (ప్రకటనతేదీ దినము వరకు )
2. అభ్యర్థులను పూర్తిగా మెరిట్ ఆధారంగా తీసుకొనబడును
3). అభ్యర్థులను మండల, రెవెన్యూ డివిజన్, జిల్లా ప్రాతిపదికన ప్రాధాన్యత క్రమంలో పరిగణించబడును
4). అభ్యర్థులు 132 కెవి విద్యుత్ ఉపకేంద్రము నందు ఏ మేరకు విధులు నిర్వర్తించగలరు అన్న నిర్ణయం తీసుకొనుటకు మరియు వారిని ఎంపిక చేయుటకు లేదా తిరస్కరించుటకు గాని కాంట్రాక్టర్ వారికి పూర్తి అధికారం ఉండును
5). పైన తెలిపిన ఖాళీలు తాత్కాలికం మాత్రమే వాటిని భర్తీ చేయుటకు గాని, మార్పు చేయుటకు గాని పూర్తి రద్దు చేయటం గాని అధికారం ఉండును .
6). అభ్యర్థులు వారి బయోడేటా తమ ధ్రువీకరించిన విద్యార్హత పత్రాలతో పాటు ఆధార్ కార్డు తమ సంబంధిత తాసిల్దారు వారిచే 6 నెలల్లోపు జారీ చేయబడిన కుల మరియు నివాస ధ్రువీకరణ పత్రాలు జత చేయవలెను .
7) కవరు పైన ఏ ఉద్యోగమునకు ఏ విద్యుత్ ఉపకేంద్రమునకు దరఖాస్తు చేస్తున్నారో కనబరుస్తూ షీల్డ్ కవర్ ద్వారా మేనేజింగ్ డైరెక్టర్, SN Constructions, D.No: 38/172-3-124 pratap co-operative colony,Buddayapalli, kadapa 516002.

10-12-2025 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల లోపల దరఖాస్తులు చేరవలెను సమయం దాటి వచ్చిన వాటినీ ఎటువంటి పరిస్థితిలో స్వీకరించబడవు.

ముఖ్య గమనిక: సర్టిఫికెట్లు జతపరచని, పై నిబంధనలు పాటించని వారి దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లో స్వీకరించబడవు.

మేనేజింగ్ డైరెక్టర్,
SN Constructions, Kadapa

# సమాజ సేవ దేవుడిచ్చిన వరం



రైల్వే కోడూరు నవంబర్ 23 ప్రభాతవార్త

సమాజ సేవ దేవుడిచ్చిన వరమని అందరి వద్ద డబ్బులు ఉండొచ్చు ఖర్చు పెట్టే మనస్తత్వం కొందరికే ఉంటుందని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అరవింద శ్రీ వెంకటేశ్వర ఐ స్పెషలిస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు. సమాజ సేవ అనేది పుట్టుకతో రావాలని ఎవరో చెబితే చేసే కార్యక్రమం కాదన్నారు. పట్టణంలోని హెచ్ఎంఎం హైస్కూల్లో అరవింద శ్రీ వెంకటేశ్వర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్యులు మంచి వైద్యాన్ని అందజేసి అత్యవసర చికిత్సలను చెన్నైలో నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విప్ అరవ శ్రీధర్, రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మమ్మ, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్, టిడిపి యువ నాయకులు ముక్క సాయివికాస్‌రెడ్డి తోపాటు ప్రముఖ క్లాస్ వన్ కాంట్రాక్టర్ పాటూరు శ్రీనివాసులురెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి కుమార్‌రాజు, ఎన్ఎస్ఆర్, సురపురాజు సుబ్బరాజు, రామరాజు, భుజంగేశ్వర దేవాలయ చైర్మన్ ఉంగరాల బ్రదర్స్, తిప్పన రాజశేఖర్, ఆకే పార్టీ సుకుమార్ రెడ్డి, అడపాల బాలాజీ, అడపాల ప్రేమ్, జగపతి రాజు, కొప్పరపు నర్సింలు, తిరుపతి శేఖర్, మైసూరువారిపల్లి సర్పంచ్ సంయుక్త, మనీ, పటాన్ మోలా, ఉమాదేవి, మాజీ సర్పంచి పుష్పలత, మెహతాజీ బేగం తో పాటు ఓబులవారి పల్లి, పుల్లంపేట, పెనగలూరు, చిట్వేలి తదితర మండలాలకు చెందిన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని విస్మరిస్తున్న కూటమి ప్రభుత్వం

సుండుపల్లె, నవంబర్ 23, ప్రభాతవార్త :

కూటమి ప్రభుత్వం ఎస్సి,ఎస్టి,వెనుకబడిన తరగతులను అనగ త్రొక్కి వారికి రావలసిన విద్యా ఉద్యోగాలలో అవకాశాలు దక్కకుండా చేస్తున్నారని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి రమణయ్య డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము రిజర్వేషన్‌లో రోస్టర్ పద్ధతి సవరించాలని వర్గీకరణ వలన మాలలకు అన్యాయం జరుగుతుందని ఇందు విషయమై జాతీయ ఎస్‌సి కమిషన్ అలోచించి సాధ్యమైనంతవరకు మాలలకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు. అలాగే ఎస్సి, ఎస్టీ లకు రావలసిన సబ్ ప్లాన్ నిధులను మంజూరు చేయాలని తెలిపారు. మాలలకు రావలసిన సబ్సిడీలు రుణాలు కూడా విస్మరించిందని ఆయన తెలిపారు. కావున ప్రభుత్వాలు స్పందించి వారిని అన్ని విధాల ఆదుకోవాలన్నారు.

# సత్యసాయి జయంతి వేడుకలు.



తంబళ్లపల్లె నవంబర్ 23 ప్రభాతవార్త :

మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు భగవాన్ సత్యసాయి బాబా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పీ.డీ వెంకటరత్నం ముఖ్య అతిథిగా హాజరై భగవాన్ సత్య సాయి బాబా చిత్రపటానికి పూజలు నిర్వహించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. నిస్వార్థంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు, నిరుపేద విద్యార్థులకు ఉచితంగా తాగునీరు, విద్య, వైద్య సేవ చేసి రాష్ట్రంతో పాటు ప్రపంచ దేశాలకే ఆదర్శప్రాయుడుగా నిలిచిపోయాడని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, ఏపీవో అంజనప్ప, ఈసీ మహేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణమ్మ, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు సుజాత, పుష్ప కుమారి, బాలగంగాధర్, భూదేవి, ఎఫ్ఏ లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 23 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న నాగమ్మకు రక్తం తక్కువ ఉండటంతో ఓ పాజిటివ్ రక్తం అత్యవసరం కాగా వారు మేవహెల్ప్యు ఫౌండేషన్ ఫౌండర్‌ని సంప్రదించగా. వారు స్పందించి రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు, కృపా అగ్ని షారోన్ ట్రస్ట్ సుమన్ బాబు, ప్రసన్న కుమార్, పాపి శెట్టి వెంకట లక్ష్మమ్మ,మైఖేల్ బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.రక్తదానం కావలసినవారు 8297253484, 9182244150 సంప్రదించలన్నారు.

# స్వచ్ఛమైన సేవలకు బాబా ప్రతిరూపం



లక్కిరెడ్డిపల్లి; నవంబర్ 23, ప్రభాతవార్త

బాబా శతజయంతి వేడుకలు ఆదివారం మండల పరిషత కార్యాలయంలో ఎంపీడీవో రెడ్డన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సత్యసాయి బాబా శాంతి, ప్రేమ, స్వచ్ఛమైన సేవలకు ప్రతిరూపమని ప్రశంసించారు. కులం, మతం, ప్రాంతం, దేశాలకు అతీతంగా ఆయన మానవత్వాన్ని చాటి చెప్పారని అన్నారు. బాబా ప్రపంచమంతా ప్రేమను పంచారని, లక్షల మందిని సేవా మార్గంలో నడిపించారని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు ఫకీరయ్య, మహమ్మద్, ప్రసాద్ తెదేపా నాయకులు పాల్గొన్నారు

# ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎన్నిక

లక్కిరెడ్డిపల్లి; నవంబర్ 23, ప్రభాతవార్త

ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం ఆదివారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తాలూకా ఎన్జీవో సంగం అధ్యక్షుడు బలరాం రాజు అధ్యక్షతన అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎస్ మహమ్మద్ అలీ వైస్ ప్రెసిడెంట్గా రెడ్డి కీర్తి జాయింట్ సెక్రెటరీగా సునీత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు కొండూరు బలరామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్ యాదవ్ అన్నమయ్య జిల్లా అడ్ద కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి అబ్జర్వర్ గణేష్ తాలూకా కార్యదర్శి విశ్వనాథ్ కోశాధికారి రవీంద్ర నాయక్ కార్యవర్గ సభ్యులు రాయచోటి తాలూకా కార్యదర్శి మహదేవ కోశాధికారి దేవేంద్ర సహాయ దీక్ష శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# రైతన్న మీకోసం సద్వినియోగం చేసుకోండి

లక్కిరెడ్డిపల్లి; నవంబర్ 23, ప్రభాత వార్త

రైతన్న మీకోసం అనే కార్యక్రమాన్ని ప్రతి రైతు సభ్యులను చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజకుమారి పేర్కొన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రైతన్న మీకోసం అనే కార్యక్రమం పై ప్రతి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ఈనెల 24 నుంచి 29 తేదీ వరక ప్రతి రైతు సేవా కేంద్రంలో పంట నమోదు విషయాలు పంటల పర్యవేక్షణ పురుగు వ్యాధి నియంత్రణ సూచనలు నేల ఆరోగ్యం ఎరువులు సక్రమ వినియోగంపై అవగాహన నానో ఎరువులు ప్రయోజనాలు రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు మద్దతు ధరలు వివరాలు వాతావరణ నవీకరణలు మరియు పంట నిర్వహణలు సూచనలు అందించబడతాయన్నారు. అన్ని సేవలను సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవచ్చన్నారు.

# కష్టపడిన కార్యకర్తను గుర్తించిన అధిష్టానం



సిద్ధవటం నవంబర్ 23 ప్రభాతవార్త

పార్టీని నమ్ముకుని పార్టీ అభ్యున్నతికి, అభివృద్ధికి శక్తివంచన లేకుండా నిస్వార్థంగా సేవలు అందించిన దశరథనాయుడు కష్టానికి ఫలితం దక్కిందని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జి చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు. మండలంలోని భాకరాపేటలోని కోదండరామ కళ్యాణ మండపంలో ఆదివారం సింగల్విండో చైర్మన్ పదవీ స్వీకారంకు డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణరెడ్డితో కలిసి జగన్మోహన్‌రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రతి రైతుకు అందుబాటులో ఉంటూ రైతుకు అన్ని సమయానికి అందే విధంగా కృషి చేస్తూ సొసైటీ అభివృద్ధికి దోహదపడాలని పాలకవర్గానికి సూచించారు. సొసైటీ చైర్మన్ దశరథ నాయుడు మాట్లాడుతూ అంకితభావంతో పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నేత అతికారి వెంకటయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ జ్యోతి జగదీశ్వర్ రెడ్డి రాష్ట్ర దూదేకుల సంక్షేమ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు మండల అధ్యక్షుడు రాజశేఖర్ యాదవ్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సయ్యద్ జవహర్ మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి పార్లమెంట్ కార్యదర్శి నాగమునిరెడ్డి మాజీ జడ్పిటిసి చలమయ్య యాదవ్ మాజీ మండల అధ్యక్షుడు శనివారపు మోహన్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ సాంబశివారెడ్డి మాజీ ఎంపీటీసీ శ్రీనివాసనాయుడు సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు భవనాసి ఓబులయ్య వెంకటేశ్వర్లు పోలిశెట్టి శ్రీనివాసులు పార్ల రాంప్రసాద్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ మునిస్వామి అక్కిశెట్టి మనీ పవన్ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనారోగ్యంతో హోమ్ గార్డ్ మృతి

మదనపల్లెక్రైమ్, నవంబర్ 23 ప్రభాతవార్త.



మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న హోమ్ గార్డ్ వెంకటరమణ ఆదివారం మృతి చెందారు. కొంతకాలంగా ఆనారోగ్యంతో బాధపడుతూ తిరుపతిలోని అస్పత్రిలో వైద్యం చేయించుకున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మండలంలోని తట్టివారిపల్లెలో కాపురం ఉంటున్న వెంకటరమణ మధ్యాహ్నం తనకు కడుపు నొప్పిగా ఉందని చెప్పడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మార్గమధ్యంలోని మృతి చెందినట్లు తెలిపారు.

# సాఫీగా ఉపాధి హామీ సామాజిక సర్వే

తంబళ్లపల్లె నవంబర్ 23 ప్రభాతవార్త :



మండలంలో జరిగిన ఉపాధి హామీ కరువు పనులపై ఏపీవో అంజనప్ప సూచనలతో డిఆర్పిలు అనిల్, శ్రీనివాస్ నాయకులు సామాజిక తనిఖీలు నిర్వహించారు. మూడు రోజులుగా డిఆర్పిలు గ్రామాలు చేపట్టిన ఇంకుడు గుంతలు, పండ్ల తోటల పెంపకం, పశుగ్రాసం, మొక్కలు పెంపకం, పశువుల నీటి తొట్టెలు, గోకులాలు, తదితర ఉపాధి హామీలో చేపట్టిన పనులను తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ సభలు నిర్వహించి చేసిన ఉపాధి హామీ పనులు వాటి వల్ల ఉపయోగం, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై ప్రజలు, కూలీలతో సమీక్షించి వారి అభిప్రాయ సేకరణ చేపడుతున్నారు. ఈ గ్రామ సభలకు స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధి సిబ్బంది, కూలీలు, ప్రజలు హాజరవుతున్నారు.

# మడుగును తలపిస్తున్న రోడ్డు

గాలివీడు, నవంబర్ 23(ప్రభాతవార్త):



మండలంలోని నూలివీడు పంచాయతీ నాగూరువాండ్లపల్లి సమీపంలో రోడ్డు మడుగును తలపిస్తున్నది. గాలివీడు-కోనంపేట రహదారిలోని నాగూరువాండ్లపల్లెలో మీటరు లోతు గుంత పడింది. వర్షం వస్తే గుంత పూర్తిగా నిండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత 2 నెలల నుంచి రోడ్డుపైన పడిన గుంతలు యధావిధిగా ఉన్నాయి. నిత్యం ఈ రహదారి గుండా ప్రతిరోజూ వందల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. స్కూటరిస్టులు, కార్లు మడుగులు తలపిస్తున్న గుంత గుండా వెళ్లాలంటే హడలిపోతున్నారు. గత రెండు నెలలుగా ఇదే విధంగా ఇబ్బందులు పడుతున్నా వాహనదారులను ఆర్ అండ్ బీ అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతను పూడ్చాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

# శాంతి ప్రేమ అనే గుణాలను కలిగి ఉండాలి

సుండుపల్లె, నవంబర్ 23,ప్రభాతవార్త :



మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం సాయిబాబా శతజయంతి ఉత్సవాలను డిప్యూటీ ఎంపీడీవో సురేష్ బాబు అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజసేవే జాతి ప్రగతికి మూలం అని కొనియాడారు. వెటర్నరీ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధర్మం సత్యం శాంతి ప్రేమ అనే నాలుగు గుణాలను పెంపొందించుకోవాలని తెలియజేసారు. ఎంఈఓ రవీంద్రనాయక్ మాట్లాడుతూ సమాజసేవే విద్యార్థి ధర్మం అని భగవాన్ మాటను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. టిడిపి నాయకుడు చంద్రమోళి మాట్లాడుతూ నిత్య తృప్తితో కూడిన జీవితమే ఒక పండుగ అన్నారు. ఉపాధ్యాయిని రేణుక మాట్లాడుతూ సత్యసాయి బోధలు నేటి తరానికి అవసరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొనడం జరిగినది.

# 29న అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం

మదనపల్లె, నవంబర్ 23 ప్రభాతవార్త :

పట్టణంలోని అయ్యప్ప దేవస్థానంలో ఈనెల 29న పడిపూజ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పడిపూజా కార్యక్రమాన్ని కేరళ అయ్యప్ప దేవస్థానం ప్రధాన అర్చకులు మనోజ్‌తంత్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మహోత్సవం స్థానిక శాసనసభ్యులు, జిల్లా మంత్రుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 16నుంచి జనవరి 14వరకు అన్నదాన కార్యక్రమం, ఈనెల 28న గణపతి హోమం, భగవతి సేవ, కలశాభిషేకం, 28న పడిపూజ ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సుధాకర్‌నాయుడు, రమణరావు, భగవాన్, హేమంత్, మహేష్, ఆనందనాయుడు, శిమూర్తి, బాలక్రిష్ణ, దంకనాచారి, అమర, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



# జగనన్నను సీఎంగా చేసుకోవడమే గ్రామ, వార్డు కమిటీల లక్ష్యం

ప్రొద్దుటూరు నవంబర్ 23 ప్రభాతవార్త




రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవడమే లక్ష్యంగా గ్రామ వార్డు కమిటీలు కృషి చేయాలని ఎంపీ అవినాష్‌రెడ్డి వైసీపీ జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన గ్రామ వార్డు కమిటీల అవగాహన కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ వార్డు కమిటీల ఏర్పాటు గురించి జిల్లాలో ఏనియోజకవర్గానికి వెళ్లినా తాము పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తామని, కానీ ప్రొద్దుటూరులో మాత్రం ఐ అవసరం లేదన్నారు. ఇక్కడ పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ముందుగానే దిశానిర్దేశం చేశారని వివరించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన కోటి సంతకాల సేకరణ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 90 వేలు దాటడం అభినందనీయమని ప్రశంసించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో దాదాపు 120 కమిటీల ఏర్పాటు జరుగుతుందని, గతంలో సరైన వేదిక, సైన్యం లేక తాము చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోయామని, జగనన్న సైన్యం రాకతో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్ట వచ్చని తెలిపారు. జిల్లా వైసీపీ అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ దేశంలోని అన్ని పార్టీలను పరిశీలించి వైసీపీ భవిష్యత్తు కోసం ఒక మోడల్ రూపొందించారని, దీని ద్వారా ప్రతి నియోజకవర్గంలో జగనన్న సైన్యం ఏర్పాటు కానుందని వివరించారు. వైసీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్ర భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ జగనన్న సైన్యంలో అధికంగా ప్రజా సమస్యలపై పోరాడే వారు, కేవలం 100 శాతం వైసీపీ అభిమానులే వుంటారని స్పష్టం చేశారు. సోషల్ మీడియా విభాగం వారు పటిష్టంగా కత్తికి రెండు వైపులా పదును వుండేలా సమస్యలపై స్పందించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఓడిన చోటే గెలవాలని ఇందుకోసం ప్రస్తుత గ్రామ, వార్డు కమిటీల సభ్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సిఈసి మెంబర్ సుధీర్ రెడ్డి, ప్రొద్దుటూరు నియోజకవర్గ అబ్జర్వర్ శ్రీనివాసుల రెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, ఎంపిపి శేఖర్ యాదవ్, జమ్మలమడుగు వైసీపీ ఇంచార్జ్ రామ సుబ్బారెడ్డి, మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, వైస్ చైర్మన్లు పాతకోట బంగారు మునిరెడ్డి, సి.ఎస్. ఖాజామోహిద్దీన్, పట్టణ వైసీపీ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, మహిళా పట్టణ వైసీపీ అధ్యక్షురాలు దానమ్మ, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల పదవీకాలం ముగియక ముందే మెడపై కత్తి?

## సర్పంచ్‌ల హక్కులను కాలరాస్తున్న కూటమి ప్రభుత్వం

పీలేరు నవంబర్ 23 ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల పేరుతో రాజ్యాంగ ఉల్లంఘన మంచి పద్ధతి కాదు. రాజ్యాంగం కల్పించిన సర్పంచ్‌ల పదవీకాలంకు కూటమి ప్రభుత్వం మంగళం పాడనుందని, రాజ్యాంగంలోని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని నియోజకవర్గ సమాచార హక్కు చట్టం అధ్యక్షులు మద్దిరాల మల్లికార్జున అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముందస్తు స్థానిక సంస్థల ఎన్నికలకు హడావుడి చేయడం ప్రభుత్వానికి సరికాదని, ఇది రాజ్యాంగ హక్కుల అణచి వేతకు నిదర్శనం అన్నారు. సర్పంచ్‌ల పదవీకాలం పూర్తి కాకనే ఎన్నికలు నిర్వహించే హక్కు ఏ ప్రభుత్వాలకి లేదు. ఈ విషయమై పార్టీలకతీతంగా సర్పంచ్‌లు అందరూ ఏకమై సంఘటితంగా కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

# సివిల్ కేసుల్లో పోలీసుల జోక్యం తగదు



ప్రొద్దుటూరు నవంబర్ 23 ప్రభాతవార్త

సివిల్ కేసుల్లో పోలీసుల జోక్యం తగదని బాధితులను తీసుకెళ్లి హింసించడం పోలీసులకు అధికారం ఎవరు ఇచ్చారని ఎమ్మెల్యే నంద్యాల వరద రాజు రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణానికి చెందిన తనికంటి జువెలర్స్ యజమాని తనికంటి శ్రీనివాసులు, ఆయన తమ్ముడు వెంకటస్వామిని మొన్న రాత్రి పోలీసులు అక్రమంగా తీసుకెళ్లారని, ఈ విషయంలో ప్రొద్దుటూరు పోలీసుల తీరుపై ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరు పోలీసులు 7 కోట్ల సెటిల్మెంట్ చేయాలని తనికంటి శ్రీనివాసులును ఎత్తుకెళ్లారని, పోలీసులు అతని ఇంటికెళ్లి దౌర్జన్యంగా కోట్ల విలువ చేసే ఆస్తుల పత్రాలు, బంగారు అంగడి తాళాలు తీసుకెళ్లారని, రక్షించాల్సిన పోలీసులే ఇలా చేస్తే ఇక ప్రజలకు రక్షణ ఎలా ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు డబ్బులు రాబట్టడం కోసం కిడ్నప్ చేయడం ఏమిటని ప్రశ్నించారు తనికంటి వెంకట స్వామిని,మనోహర్ అనే అబ్బాయిని విచక్షణ రహితంగా పోలీసులు కొట్టడం అమానుషం అన్నారు. పోలీసులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, కిడ్నాప్ చేసిన వారిని 48 గంటలు కావస్తోన్నా కోర్టుకు ఎందుకు హాజరుపరచలేదని ప్రశ్నించారు. శ్రీనివాసులు భార్య శ్రీలక్ష్మి డిఎస్పీ ఆఫీస్ దగ్గర 3 గంటల సేపు ఉన్నాకుడా డీఎస్పీ కనీసం ఆమెతో మాట్లాడలేదని, బ్రిటీష్ పరిపాలనే మేలు అనేలా ప్రొద్దుటూరులో పోలీసు వ్యవస్థ ఉందని వివరించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. అనంతరం తనికంటి శ్రీనివాసులు భార్య శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ ప్రొద్దుటూరు నా భర్త కిడ్నప్ వెనక ప్రముఖ బంగారు షాపు యజమాని హస్తం ఉందని, మా ఆయన్ని పోలీసులు చంపుతామని బెదిరించారని, విజయవాడ పోలీసు అధికారి వసంత్ నన్ను కుడా బెదిరించారని వివరించారు. నా భర్తను ఆదివారం నుండి స్టేషన్‌లో పెట్టి, కనీసం చూపించలేదన్నారు. తన భర్తకు సంబంధంలేని అప్పులు మాఫీ రుద్దాలని పోలీసులు చూస్తున్నారన్నారు. తన భర్తను కాపాడాలని ఎమ్మెల్యేను ఆమె కోరారు. ఈ సమావేశంలో వద్ది బాలుడు కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి ప్రముఖ న్యాయవాది మారుతి ప్రసాద్ ఆడిటర్ వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ బలోపేతమే కర్తవ్యం కావాలి : మాజీ మంత్రి

కేవీ పల్లె, నవంబర్ 23 ప్రభాతవార్త:



వాల్మీకిపురంలో, రాష్ట్రంలో వైసిపి బలోపేతమే ప్రతి కార్యకర్త కర్తవ్యం కావాలని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతవై సీపీ పాలనలో పేద ప్రజలు సంతోషంగా ఉండేవారని, ప్రస్తుత కూటమి పాలనలో ఏ ఒక్క రంగానికి సంబంధించిన ప్రజలు సంతోషంగా లేరన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, మోసాలను వైసీపీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ వైసీపీ బీసీ విభాగం అధ్యక్షుడు నీళ్ల భాస్కర్, మండల అధ్యక్షుడు పులి శివకుమార్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, విఠలం మాజీ సర్పంచ్ సురేష్ కుమార్ రెడ్డి, నాయకులు వల్లూరు చలపతి, విశ్వనాథ్, సమీ, రాయుడు,సత్య, జబీవుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎన్జీవో సభ్యులను సన్మానించిన పెన్షనర్లు

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 23 ప్రభాతవార్త



కొత్తగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ స్టేట్ నాన్ గేజీటెడ్ అండ్ గేజీటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రొద్దుటూరు తాలూకా, ప్రెసిడెంట్ జె.రామ సుబ్బయ్య, కార్యదర్శి ప్రమీల, కోశాధికారి సి.సదాశివయ్య కార్యవర్గ సభ్యులు అందరికి ప్రొద్దుటూరు పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో పెన్షనర్స్ అందరూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎన్జీవో సభ్యులు పెన్షనర్ అసోసియేషన్ సభ్యులు ఒకరినొకరు సహాయ సహకారాలు అందించుకోవాలని తీర్మానించుకున్నారు. ఈ సన్మాన సభలో అధ్యక్షులు దస్తగిరి రెడ్డి,విశిష్ట అతిథిగా ఎస్టిఓ తిరుపతి స్వామి, పెన్షనెర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దస్తగిరి రెడ్డి, కార్యదర్శి వెంకటయ్య, కోశాధికారి లక్షుమన్న ఇతర పెన్షనర్లు పాల్గొన్నారు.

# మానవాళి సేవ భగవంతుని సేవ



బ్రహ్మంగారిమఠం నవంబర్ 23, ప్రభాతవార్త

బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని ఐదు రోడ్ల కూడలి నందు మద్దిరెడ్డి పల్లి గ్రామ వాసి మాజీ ఆర్మీ ఉద్యోగి పోలు శివారెడ్డి ఆధ్వర్యంలో మానవాళి సేవ భగవంతుని సేవ అని పుట్టపర్తి శ్రీ సత్యసాయిబాబా చెప్పిన మాటేనని ఆయన శతజయంతి సందర్భంగా గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అచలానంద ఆశ్రమ పీఠాధిపతి మరియు బ్రహ్మంగారిమఠం మండల అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం విరజానంద స్వాముల వారు మాట్లాడుతూ అనంతపురం పట్టణానికి నీటిని అందించిన అపర భగీరధుడని ఆధ్యాత్మికతను,నిస్వార్థ సేవ, వ్యక్తిగత పరివర్తనను, అలవర్చుకోవాలని లక్షలాది మంది సేవ మార్గాన్ని అనుసరించడానికి ప్రేరేపించిన మహోన్నతమైన వ్యక్తి పుట్టపర్తి శ్రీ సత్య సాయిబాబా అని కొనియాడారు. విదేశాలలో ఆయన భక్తులు ప్రజలకు నిస్వార్థ సేవ అందిస్తున్నారు. విచ్చేసిన వారికి అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు.

# హ్యాండ్‌బాల్ అండర్-14 పోటీలు

కలికిరి, నవంబరు 23, ప్రభాతవార్త:

కలికిరి ప్రభుత్వ హైస్కూలు క్రీడా మైదానంలో ఈనెల 24 నుంచి 30 వరకు ఎస్‌జీఆర్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ అండర్-14 బాల బాలికలకు పోటీలు నిర్వహించడం జరుగుతుందని కలికిరి పంచాయతీ అభివృద్ధి కమిటీ చైర్మన్ రెడ్డివారి యోగేష్‌రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నటరాజన్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో 500 మంది క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్లు కలిపి 600 మంది వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఝాన్సీరాణి, వి.ప్రకాష్, వ్యాయామ ఉపాధ్యాయులు చెన్నప్ప, పీడీ గర్ల్స్ హైస్కూలు మరియు రెడ్డి వరప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి రైతన్న - మీకోసం వారోత్సవాలు

కలికిరి, నవంబరు 23, ప్రభాతవార్త:

కలికిరి మండలంలో ఈనెల 24 సోమవారం నుంచి 29వ తేదీ వరకు రైతన్నా - మీ కోసం వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ఎం.హేమలత తెలిపారు. రైతు సేవా కేంద్ర పరిధిలోని ప్రతి రైతు కుటుంబానికి వెళ్లి రైతులు సాగు చేస్తున్న వివిధ పంటలు, వాటి దిగుబడులు, యంత్రాల లభ్యత, రైతుల అభిప్రాయాలు, వారి అవసరాల గురించి రైతులతో చర్చించడం జరుగుతుందన్నారు. ఏపీఏఐఎంఎస్ అనే యాప్‌లో పొందుపరచడం జరుగుతుందన్నారు. డిసెంబరు 3వ తేదీ రైతు సేవా కేంద్రాలలో వర్క్ షాప్ నిర్వహించి ఈ రబీ సీజన్, అలాగ 2026 ఖరీఫ్, రబీ సీజన్లకు ప్రణాళికను సిద్ధం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌కే ఇన్‌ఛార్జి టీం లీడర్‌గా వ్యవహరిస్తారు. సహాయకులుగా సచివాలయ సిబ్బంది, వవీఆర్‌ఓలు, పీఏసీ సభ్యులు, మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

మదనపల్లె, నవంబర్ 23 ప్రభాతవార్త :



కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని, కార్మిక చట్టాలు నిర్వీర్యమయ్యే లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం శ్రీనివాసులు మాట్లాడుతూ లేబర్ కోడ్‌ల వల్ల కార్మిక సంఘాలు సుదీర్ఘ పోరాటాలతో కష్టపడి సాధించుకొన్న 29 కార్మిక చట్టాలు నిర్వీర్యమవుతయన్నారు. చట్టాలను కార్మికులకు మరింత అనుకూలంగా మార్చడానికి బదులు, కార్మికుల హక్కులను నీరుగార్చే నూతన లేబర్ కోడ్‌లు అమలు చేయడం భాదాకరమన్నారు. కార్మిక చట్టాల వల్ల ఉపాధి, పెట్టుబడులు పెరుగుతాయని ప్రభుత్వం చేస్తున్న వాదన పూర్తిగా నిరాధారం అన్నారు. పెట్టుబడిదారులను రక్షించడం కోసం కార్మికులకు భద్రత లేకుండా ఉండేలా ఈ కోడ్‌లు రూపొందించారని తెలిపారు. కార్మికులతో చర్చలు, సంప్రదింపులు జరపకుడా కోడ్‌లను అమలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య, రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించడాన్ని ఖండించారు. హక్కులను కాపాడేందుకు ఐక్యపోరాటాలకు ప్రతి కార్మిక సంఘాలు, ప్రజాస్వామ్య శక్తులు ముందుకురావాలని పిలుపునిచ్చారు.

# చేయిచేయి కలుపుదాం సామాజిక అభివృద్ధిని సాధిద్దాం

## ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ పులి

మదనపల్లె, నవంబర్ 23 ప్రభాతవార్త :

చేయి చేయి కలుపుదాం సామాజిక అభివృద్ధిని సాదిద్దామంటూ పట్టణంలో అన్నమయ్య, కడపజిల్లాల ముస్లిం ఐక్యవేదిక గౌరవ సలహదారులు డాక్టర్ ఎస్‌కె.బాషా ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ పులి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ ముస్లిం ఐక్యవేదిక విద్య, ఉపాది, ఆరోగ్యం మహిళా సాధికారత, సామాజిక అభివృద్ధి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తోందని తెలిపారు. అనాధిగా ముస్లింలను ఓటు బ్యాంకుగానే వాడుకొని విస్మరిస్తున్నారన్నారు. ముస్లింల ఐక్యవేదిక సంపూర్ణ హక్కుల సాధాన కోసం. జాతిని మేల్కొల్పే విధంగా చైతన్యపరుచుతోందని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ముస్లిం సామాజిక వర్గానికి ముస్లింఐక్యవేదిక బలమైన శక్తిగా నిలబడిందన్నారు. రానున్న రోజుల్లో ముస్లింల సామాజిక అభివృద్ధి కోసం మరింత ముందుకు వెలుతుందన్నారు. ఈ క్రమంలో మదనపల్లెతో పాటు అన్నమయ్య జిల్లాలో కమిటీలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు బావాజి, పట్టణ కార్యదర్శి సొహెల్, జాయింట్‌సెక్రటరీ ఎస్.బావాజాన్, నియోజకవర్గ కార్యదర్శి ఖాదర్‌బాషా, కురబలకోట మండల అద్యక్షులు ముబారక్‌సాహెబ్, రామసముద్రం మండల అధ్యక్షలు ముబారక్, పీలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సమృద్దిన్, అన్నమయ్య జిల్లా ఉపాద్యక్షులు పఠాన్ ముబారక్‌లు పాల్గొన్నారు.



